RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 41 | ఆదివారం 7 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం చెలగాటం

నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని చేతగాని తనం వల్ల లక్షలాది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు.

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి శ్రమ వృధా
- నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు అండ
- విద్యా, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ప్రజలపై కేంద్రం ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచింది
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

2లో..



## అది పూర్తిగా మా అంతర్గత విషయం.. పాకిస్థాన్‌కు భారత్ కౌంటర్..

ఐక్యరాజ్యసమితి వేదికగా జమ్మూ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి సమాధానం ఇచ్చింది. పాకిస్థాన్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమైనవని, తప్పుడు కథనాలను ప్రచారం చేసే ప్రయత్నమని భారత ప్రతినిధి మండలి పేర్కొంది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా పాక్‌కు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ కౌంటర్ ఇచ్చారు.

2

## రామలింగారెడ్డి రాజీనామా సమస్య పరిష్కారమైంది.. డీకే



కోరుకున్న శాఖను ఇవ్వలేదంటూ మంత్రి పదవికి సీనియర్ నేత రామలింగా రెడ్డి రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. అసంతృప్తి నేతతో చర్చలు జరిపారు. అనంతరం సమస్య పరిష్కారమైనట్టు మీడియాకు వెల్లడించారు.


వార్త 2లో



## ఫోన్ ట్యాపింగ్ నిందితులకు శిక్ష పడాల్సిందే: ఎంపీ చామల కిరణ్ కుమార్

2

## మళ్లీ దాడులకు దిగిన ఇరాన్.. గల్ఫ్‌లో కలకలం



గల్ఫ్‌లో మళ్లీ కలకలం రేగుతోంది. కువైట్, బహ్రెయిన్‌లను టార్గెట్ చేస్తూ ఇరాన్ శనివారం మిసైల్స్‌ను ప్రయోగించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా తమను రెచ్చగొట్టడంతోనే ఈ దాడులు చేయాల్సి వచ్చిందని ఇరాన్ ఆరోపించింది. కువైట్, బహ్రెయిన్ గగనతలంలో మిసైల్స్ దూసుకుపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

వార్త 2లో



## పంజాబ్‌లో ఘోర రోడ్డుప్రమాదం.. 8మంది మృతి..

పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్-ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా.. 15మంది తీవ్రంగా గాయపడ్డారు.

2

## మహిళలు ధైర్యంగా పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతం



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారిత సాధించాలని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. దాని కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో స్త్రీ రైడ్స్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. 55మంది మహిళలకు డ్రైవింగ్ నేర్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పుకొచ్చారు.

వార్త 2లో

## జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ: మంత్రి వాకిటి శ్రీహరి



2 లో..

చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి తెలిపారు. మాట్లాడుతూ.. చేప ప్రసాదం అనేది ప్రజల విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశమని, ఎలాంటి ప్రచారాలు చేయకపోయినా దేశం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని వారు పేర్కొన్నారు.



2

## తమిళనాట బీజేపీకి వరుస షాక్‌లు.. సుమతి వెంకటేశ్ రాజీనామా

## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన

**ఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన చేపట్టింది. కాక్రోచ్ జనతా పార్టీ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపు మేరకు యువత భారీగా తరలివస్తున్నారు. నీట్ పేపర్ లీక్, సిబిఎస్ఇ ఓఎస్ఎం వివాదంపై సిజెపి నిరసన తెలుపుతోంది. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. సిజెపి



ధర్నాకు పోలీసుల అనుమతి ఇచ్చారు.

సిజెపి నేతలు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. కాక్రోచ్ మాస్కులతో యూత్ నిరసనకు తరలివచ్చారు. శనివారం ఉదయం కాక్రోచ్ జనతా పార్టీ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అమెరికా నుంచి ఢిల్లీ చేరుకున్నారు. జంతర్ మంతర్ తో పాటు పలు చోట్ల పోలీసులు భారీగా మోహరించారు.

## కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీతక్క

**ములుగు:**

శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ సంపత్, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్,కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,కో ఆప్షన్ సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అది పూర్తిగా మా అంతర్గత విషయం.. పాకిస్థాన్‌కు భారత్ కౌంటర్..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఐక్యరాజ్యసమితి వేదికగా జమ్మూ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి సమాధానం ఇచ్చింది. పాకిస్థాన్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమైనవని, తప్పుడు కథనాలను ప్రచారం చేసే ప్రయత్నమని భారత ప్రతినిధి మండలి పేర్కొంది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా పాక్‌కు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ కౌంటర్ ఇచ్చారు. 'జమ్మూ కశ్మీర్ గతంలోనూ, ప్రస్తుతం, భవిష్యత్తులోనూ భారతదేశంలో అంతర్భాగంగానే ఉంటుంది. పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలను తన రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోంది. జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన అన్ని విషయాలు పూర్తిగా భారతదేశ అంతర్గత విషయాలు. పాకిస్థాన్ డొల్ల మాటలు, వాదనలు ఈ ప్రాథమిక వాస్తవాన్ని మార్చలేవు' అని హరీష్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్.. కశ్మీర్‌ను 'అంతర్జాతీయంగా గుర్తించిన వివాదాస్పద ప్రాంతం'గా పేర్కొంది.కాగా, గిల్గిత్-బాల్టిస్తాన్ ప్రాంతానికి జూన్ 7న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలన్న పాకిస్థాన్ ప్రణాళికలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది ఆ ప్రాంతం చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమణకు గురైన భారత భూభాగమని పేర్కొంది. గిల్గిత్-బాల్టిస్తాన్ అనేది లడఖ్‌లో భాగమని, ప్రస్తుతం అది పాకిస్థాన్ ఆక్రమణలో ఉందని భారత్ చెబుతోంది. అందుకే అక్కడ ఎన్నికలు నిర్వహించడాన్ని భారత్ వ్యతిరేకిస్తోంది.

# లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం చెలగాటం

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి శ్రమ వృధా

నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు అండ

విద్యా, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ప్రజలపై కేంద్రం ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచింది



## టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని చేతగాని తనం వల్ల లక్షలాది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు నెలల తరబడి కష్టపడి సిద్ధమైతే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి శ్రమ వృధా అయ్యిందని మహేశ్ అన్నారు. నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారాన్ని వేస్తూ ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 8మంది మృతి..

చండీగఢ్: అన్వేషనేత్రం ప్రతినిధి

పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్-ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా.. 15మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులంతా ఇటీవల మృతిచెందిన తమ బంధువు అస్థికలను నీటిలో కలిపేందుకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి గురైన వారిని జలాలాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు.బాధితులు తమ బంధువు అస్థికలను తీసుకుని బియాస్‌లోని రాధా సోమీ దేరాకు శనివారం ఉదయం ప్రయాణం మట్నదలుపెట్టారు. సుమారు 25 మంది మహీంద్రా పికప్ వాహనంలో బయలుదేరారు. అయితే, వాహనం జంగవాలా గ్రామ సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన మరో ట్రక్కును ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, బంధువుల మృతితో ప్రమాద స్థలం, ఆస్పత్రి ప్రాంగణంలో బాధితుల రోదనలు మిన్నంటాయి. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు.

# మళ్లీ దాడులకు దిగిన ఇరాన్.. గల్ఫ్‌లో కలకలం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

గల్ఫ్‌లో మళ్లీ కలకలం రేగుతోంది. కువైట్, బహ్రెయిన్‌లను టార్గెట్ చేస్తూ ఇరాన్ శనివారం మిసైల్స్‌ను ప్రయోగించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా తమను రెచ్చగొట్టడంతోనే ఈ దాడులు చేయాల్సి వచ్చిందని ఇరాన్ ఆరోపించింది. కువైట్, బహ్రెయిన్ గగనతలంలో మిసైల్స్ దూసుకుపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ దాడుల నేపథ్యంలో కువైట్, బహ్రెయిన్ ప్రభుత్వాలు సైరెన్‌లు మోగించి ప్రజలను అప్రమత్తం చేశాయి.తాజా దాడులపై స్పందించిన ఇరాన్ సైన్యం ప్రతినిధి.. పరిస్థితి మళ్లీ దిగజారడానికి అమెరికానే కారణమని ఆరోపించారు. కువైట్, బహ్రెయిన్ వైపు వెళుతున్న విమానాలను దారి మళ్లించాలని సూచించారు. అక్కడి ప్రజలు ఎయిర్‌పోర్టులకు దూరంగా ఉండాలని చెప్పారు. మరోవైపు, ఇరాన్ దాడుల నేపథ్యంలో శనివారం కువైట్ ఎయిర్‌పోర్టులో పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. మరికొన్నింటిని దారి మళ్లించినట్టు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ పేర్కొంది. యూఎస్ సైనిక స్థావరాలున్న గల్ఫ్ దేశాలను ఇరాన్ తరచూ టార్గెట్ చేస్తున్న విషయం తెలిసిందే.ఇరాన్ మొత్తం ఏడు మిసైల్స్‌ను కువైట్, బహ్రెయిన్ వైపు ప్రయోగించిందని అమెరికా సైనిక అధికారులు తెలిపారు. తాము ఆరు మిసైల్స్‌ను అడ్డుకున్నామని, ఒక ఇరాన్ మిసైల్ అసలు లక్ష్యాన్నే చేరుకోలేదని చెప్పారు. ఇక తమ సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని కూడా అన్నారు. యూఎస్ 5వ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం ఇరాన్ దాడుల్లో దెబ్బతిందన్న వార్తలను కూడా తోసిపుచ్చారు.ఇక ఇరాన్ రాడార్ వ్యవస్థలను అమెరికా శుక్రవారం ధ్వంసం చేసింది. వాటితో ప్రాంతీయ భద్రతకు ముప్పు ఉందని పేర్కొంది. ఇరాన్ డ్రోన్‌లను అడ్డుకున్నామని కూడా అమెరికా పేర్కొంది. హిందూ మహాసముద్రంలో ఒక ఇరాన్ నౌకను కూడా అడ్డుకున్నట్టు చెప్పింది. చమురు ఎగుమతితో లాభపడతామనుకున్న ఇరాన్ ప్రయత్నాలకు చెక్ పెట్టామని తెలిపింది.

# మహిళలు ధైర్యంగా పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతం: డీజీపీ ఆనంద్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారిత సాధించాలని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ (ఐవశ్రీఖఅస్త్రుఖఅఖ ఇ+ూ జఎౌూఅఖఅస) వ్యాఖ్యానించారు. దాని కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో స్త్రీ రైడ్స్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. 55మంది మహిళలకు డ్రైవింగ్ నేర్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు గిగ్ వర్క్‌లో మగవాళ్లు ఉండేవారని, ఇప్పటినుంచి ఆడవారు కూడా రాబోతున్నారని తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా డీజీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు.హైదరాబాద్ సిటీ పోలీస్ చరిత్రలో లా అండ్ ఆర్డర్ పోలీసుస్టేషన్‌కు.. మహిళా ఎస్‌హెచ్‌వో లేరని డీజీపీ ఆనంద్ వివరించారు. తాను హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహిళా ఇన్‌స్పెక్టర్లను ఎస్‌హెచ్‌వోలుగా నియమించానని ప్రస్తావించారు. ఇప్పుడు 55 మంది మహిళలు ప్యాసింజర్ రవాణా సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో తెలంగాణ అంతటా లాజిస్టిక్, కార్గో, డెలివరీ సర్వీస్‌లో మహిళా డ్రైవర్లకు అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. దేశ జీడీపీ పెరగాలంటే మహిళలు కూడా ధైర్యంగా బయటకు వచ్చి పని చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.

# తమిళనాట బీజేపీకి వరుస షాక్‌లు.. సుమతి వెంకటేశ్ రాజీనామా

చెన్నై, అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు భారతీయ జనతా పార్టీలో సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కే అన్నామలై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్ పార్టీని వీడిన కొన్ని రోజుల్లోనే, మరో కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి (ఋఘవ ూవఎతీమ్ఖతీఎ) సుమతి వెంకటేశ్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘమైన భావోద్వేగ లేఖను పంచుకున్నారు. భారమైన హృదయంతో తప్పుకుంటున్నా నని.. చాలా రోజులు ఆలోచించిన తర్వాతే తానీ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు సుమతి వెంకటేశ్ తెలిపారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ, పార్టీతో తన అనుబంధాన్ని ముగిస్తున్నానని ఆమె తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. బీజేపీలో పనిచేయడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని కూడా సుమతి అన్నారు.అయితే, పార్టీ వీడినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, జాతీయవాదం, దేశభక్తి సిద్ధాంతాలు తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని సుమతి వెంకటేశ్ స్పష్టం చేశారు. తన పదవీ కాలంలో సహకరించిన జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### అన్నామలై బాటలోనే..

తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లిన కే అన్నామలై ఇటీవల పార్టీకి రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వంశపారంపర్య రాజకీయాలు, వ్యక్తిగత ఆరాధనలకు దూరంగా, సాధారణ ప్రజల రాజకీయం తీసుకురావడమే లక్ష్యంగా తాను సరికొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అన్నామలై దారిలోనే మిగిలిన కీలక నేతలు కూడా నడుస్తుండటం తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు శిక్ష పడాల్సిందే: ఎంపీ చామల కిరణ్ కుమార్

హైదరాబాద్,అన్వేషనేత్రం ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కిరణ్ స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. గతంలో చామల ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహరచనలో కిరణ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఎన్నికల వ్యూహాలను పసిగట్టేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వారి ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సిట్ విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. సిట్ ఈరోజు తనను బాధితుడిగా విచారణకు పిలిచిందని అన్నారు.తాను మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫోన్ ట్యాప్ అయ్యిందని సిట్ అధికారులు చెప్పారని ఎంపీ తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ సొంత పార్టీ మంత్రుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేసినట్లు తెలిపారు. 'జులై 30న నా ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. జులై 30 నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు నా ఫోన్ ట్యాప్ అయింది' అని ఎంపీ వెల్లడించారు. నిజాం పాలనలో నిజాం రాజు.. రజాకార్లపై కూడా ఇంతలా నిఘా పెట్టి వేధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తన ఐఫోన్‌కి అలర్ట్ వచ్చిందని.. అయితే అది నార్మల్‌గా వచ్చే అలర్ట్ అని భావించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ ముఖ్య నేతలతో మాట్లాడే విషయాలన్నీ తెలుసుకునేవారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వేరే పార్టీకి వెళ్లే వాళ్లని ముందుగానే గుర్తించి బెదిరింపులకి పాల్పడినట్లు ఆరోపించారు.తన ఫోన్ మాత్రమే కాదని... హరీశ్ రావు ఫోన్ కూడా ట్యాప్ చేశారంటూ చామల సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ విషయం బీఆర్ఎస్ నేతలకు కూడా తెలుసన్నారు. సొంత పార్టీ నేతల ఫోన్‌లను కూడా కేసీఆర్ ట్యాపింగ్ చేయించారని.. అధికారం కోసం కేసీఆర్ ఏమైనా చేస్తారని దుయ్యబట్టారు. అందులో భాగంగానే ప్రతిపక్ష నేతలు, కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేయించారన్నారు. ఫోన్ ట్యాప్ నిందితులకు శిక్ష పడుతుందని భావిస్తున్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి తెలిపారు. ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. చేప ప్రసాదం అనేది ప్రజల విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశమని, ఎలాంటి ప్రచారాలు చేయకపోయినా దేశం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని వారు పేర్కొన్నారు.

### అపోహలకు తావు ఇవ్వకుండా..

చేప ప్రసాదం వల్ల ప్రయోజనం పొందిన వారే ఈ కార్యక్రమానికి ప్రచారం చేస్తున్నారని, శాస్త్రానికి అంతుచిక్కని అనేక విషయాలు ఉన్నాయని వారు వ్యాఖ్యానించారు. అందువల్ల అపోహలకు తావు ఇవ్వకుండా ప్రజలు నమ్మకంతో పాల్గొనాలని సూచించారు.

### చేపపిల్లలు సిద్ధం

ఈసారి లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, అందుకు అనుగుణంగా మూడు లక్షలకు పైగా చేపపిల్లలను సిద్ధం చేసినట్లు తెలిపారు. చివరి వ్యక్తి వరకు చేప ప్రసాదం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు.

### జూన్ 8వ తేదీ రాత్రి 9 గంటలకు

జూన్ 8వ తేదీ రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమై, జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. గత సంవత్సరాల కంటే ఎక్కువ సంఖ్యలో కౌంటర్లను ఏర్పాటు చేశామని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

### అధైర్యపడకండి

అలాగే 200 మందికి పైగా మత్స్యశాఖ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.



# రామలింగారెడ్డి రాజీనామా సమస్య పరిష్కారమైంది.. డీకే

బెంగళూరు: అన్వేషనేత్రం ప్రతినిధి

కోరుకున్న శాఖను ఇవ్వలేదంటూ మంత్రి పదవికి సీనియర్ నేత రామలింగా రెడ్డి రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. అసంతృప్తి నేతతో చర్చలు జరిపారు. అనంతరం సమస్య పరిష్కారమైనట్టు మీడియాకు వెల్లడించారు. జయనగర్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో శుక్రవారం రాత్రి రామలింగారెడ్డితో డీకే చర్చలు జరిపారు. కాంగ్రెస్ సీనియర్ మంత్రలు, రెడ్డి సన్నిహితులు సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు.'ఇది కుటుంబ వ్యవహారం. కలిసి కూర్చుకుని మాట్లాడుకున్నాం. సమస్య సద్దుమణిగింది. ఆయన తనకున్న ఇబ్బంది ఏమిటో చెప్పారు. సమాచార లోపం వల్లే ఇలాంటివి ఒక్కోసారి జరుగుతుంటాయి. వాటిని మేము పరిష్కరించుకుంటాం. అంతా సజావుగానే ఉంది. మేము సీనియర్లందరికీ అవకాశాలు కల్పిస్తాం. అన్ని వ్యవహారాలు చక్కబెడతాం' అని డీకే తెలిపారు. 1980 నుంచి తామిద్దరం మంచి మిత్రులమనీ, ప్రస్తుతం తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ గతంలో తాము మంత్రులమని, కలిసి పనిచేశామని చెప్పారు.బెంగళూరు అర్బన్ డవలప్‌మెంట్(జీబీఏ) శాఖకు బదులు జలవనరుల శాఖను తనకు కేటాయించడంపై రామలింగారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తూ తన పదవికి శుక్రవారంనాడు రాజీనామా చేసారు. తనకు మాట ఇచ్చి తప్పారంటూ మీడియా ముందే ఆయన తన రాజీనామా పత్రంపై సంతకం చేశారు. ఎమ్మెల్యేగా కొనసాగుతానని చెప్పారు. తన సహచరుడి ద్వారా రాజీనామా పత్రాన్ని డీకేకు పంపారు. అయితే ముఖ్యమంత్రి ఆయన రాజీనామాను అంగీకరించలేదు. సిద్ధరామయ్య సన్నిహితుడిగా రామలింగారెడ్డిని చెబుతారు. రామలింగారెడ్డి రాజీనామాతో కర్ణాటకలో సిద్ధరామయ్య పట్టు కొనసాగుతోందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. రెడ్డి రాజీనామాను అంగీకరిస్తే మరికొంత మంది కూడా తమ డిమాండ్లతో ముందుకు రావచ్చని డీకే భావిస్తున్నారని, మంత్రి రాజీనామాను తిరస్కరించడం ద్వారా ఆదిలోనే అసంతృప్తులకు అడ్డుకట్టు వేయాలనే నిర్ణయం తీసుకున్నారని పలువురు విశ్లేషిస్తున్నారు.

అన్వేషనేత్రం



యాదాద్రి భువనగిరి జిల్లా :-

రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సూదిని చంద్రారెడ్డి గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

## కెసిఆర్ కేటీఆర్ కు 250 గజాల ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కెసిఆర్ కేటీఆర్ కు250 గజాల స్థలాన్ని కేటాయించాలని వారు పేదవారు అని పేదవారిని పట్టించుకోకపోవడం వల్ల ఉద్యమకారులకు ఈ సమస్య వచ్చిందని వ్యంగంగా కేసీఆర్ కేటీఆర్ ను పిడమర్తి రవి విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ దీక్షి ఓయూ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో



నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు హాజరై మాట్లాడుతూ జూన్ 21న ఇందిరా పార్కు లోన్ నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం గుర్తింపు కార్డు పింఛన్ ఇవ్వాలని వెంటనే ఉద్యమకారులను గుర్తింపు కార్యాచరణ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వేలాదిగా తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నాయకులు ప్రభాకర్, వీరేంటి విజయ్, దీక్షి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, దీక్షి రాష్ట్ర నాయకులు చెవుల కిషన్,దీక్షి ఓయూ ఉపాధ్యక్షులు ఆరెకంటి శ్రీకాంత్, నాయకులు బాలు,రాజు, ప్రదీప్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేడు కోహెడ వద్ద ప్రారంభించనున్న ప్రపంచ స్థాయి పండ్ల మార్కెట్ కార్యక్రమానికి మైనంపల్లి. మడమడక. గ్రామాల నుంచి కోహెడకు బయలుదేరిన రైతులు. పాల్గొన్న మైనంపల్లి సర్పంచ్ రాంసింగ్ నాయక్.మర్రిచెట్టు తండా సర్పంచ్ గీతా జైలాల్. రైతు సోదరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో సూర్యాపేట మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి గౌరవం : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 06 (అన్వేషనేత్రం):**







ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో సూర్యాపేట మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో విశేష గౌరవాన్ని దక్కించుకుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా ఎస్పీ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మదితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రగతి, పారిశుధ్యం, ఓటరు నమోదు తదితర అంశాలపై ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సూర్యాపేటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు వినూత్న ప్రయోగాలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పట్టణంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాల నుండి ఇటుకలను తయారు చేస్తూ, దీనిని నిరంతరం కొనసాగే ఒక స్థిరమైన వ్యవస్థగా మార్చడం శుభపరిణామమని కొనియాడారు. ప్రజల భాగస్వామ్యం, శానిటేషన్ (పారిశుధ్య) సిబ్బంది కష్టం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన అభినందించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చట్టం అమల్లోకి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ నిబంధనల ప్రకారం తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, వీటితో పాటు శానిటరీ వేస్ట్ కూడా వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా విభజించాలనే రూల్స్ వచ్చాయి. ఈ నియమాలను పక్కాగా అమలు చేయడంలో సూర్యాపేట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందని, భవిష్యత్తులో పారిశుధ్య విభాగంలో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సాధిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వార్డుల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలో ఇబ్బందిగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యపై ఆయన తీవ్రంగా స్పందించారు. సంబంధిత ఏజెన్సీ అధికారులను పిలిపించి, పనులు త్వరగా పూర్తి చేయాలని, లేదంటే కఠిన చర్యలు ఉంటాయని స్ట్రాంగ్ వార్నింగ్.ఇచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక” కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్యం, శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను అధికారులు నేరుగా గ్రామాలు, మండలాలు,మున్సిపాలిటీల్లోని ప్రజల వద్దకే తీసుకెళ్తున్నారని చెప్పారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు యంత్రాంగం శ్రమిస్తోందని పేర్కొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందని, ప్రజలందరూ ఈ స్పెషల్ రివిజన్‌కు పూర్తి స్థాయిలో సహకరించి తమ పేర్లను నమోదు లేదా సవరణలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.


మహిళల భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.. 'డయల్ 100'కు పిలిస్తే ఇంటికే పోలీస్: జిల్లా ఎస్పీ నరసింహ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎక్కడైనా మహిళల రక్షణకు ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. మహిళల వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వరుసగా నేరాలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా ఉంచుతామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో నేరాల సంఖ్య పెరుగుతుండటమే కాకుండా, వాటి స్వరూపం కూడా మారుతోందని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మహిళలను ప్రత్యక్షంగానే కాకుండా, సోషల్ మీడియా వేదికగా పరోక్షంగా వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సైబర్ వేధింపుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనేక సందర్భాల్లో మహిళలు బయటకు వచ్చి చెప్పుకోలేని, పోలీస్ స్టేషన్లకు వెళ్లడానికి సంకోచించే పరిస్థితులు ఉంటాయని ఎస్పీ అన్నారు. ఇలాంటి వారి కోసం ప్రభుత్వం వినూత్న సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందని వెల్లడించారు.. మహిళలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా డయల్ 100లేదా 112నంబర్లకు కాల్ చేయవచ్చన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులే నేరుగా బాధితుల వద్దకు వచ్చి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఒకవేళ పోలీసులు సకాలంలో స్పందించకపోతే, బాధితులు నేరుగా తన ఆఫీస్ కు వచ్చి కలవాలని సూచించారు. సకాలంలో స్పందించని సిబ్బందిపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మహిళల రక్షణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం రెండు షీ టీమ్స్ మరియు ఒక భరోసా సెంటర్ నిరంతరం పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎలాంటి అపోహలు లేకుండా, వివక్షకు లేదా వేధింపులకు గురైన మహిళలు భరోసా కేంద్రాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ, నేరస్థులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఇంట్లో అత్తమామలు లేదా భర్త చేతిలో గృహ హింసకు, ఇబ్బందులకు గురయ్యే మహిళలు సఖి సెంటర్లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా జిల్లాకు రెండు సఖి సెంటర్లను మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సఖి కేంద్రాల్లో వచ్చే ఫిర్యాదులపై డీఎస్పీ పర్యవేక్షణలో, నైపుణ్యం కలిగిన మహిళా కౌన్సిలర్ల ద్వారా భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. కౌన్సిలింగ్ తర్వాత కూడా ప్రవర్తన మార్చుకోని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ షఫీ ఉల్లా, డిఎస్పి ప్రసన్నకుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఫ్లోర్ లీడర్ వేణుగోపాల్ రావు, వార్డ్ కౌన్సిలర్ షేక్ జహీర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి డాక్టర్ అమూల్య, మున్సిపల్ కిరణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ పూజకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి స్వాగతం సుస్వాగతం

అభివృద్ధి మా లక్ష్యం

మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి మాజీ కార్పోరేటర్,ఉప్పల్







RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అక్కడ చమురు ధరలు పైపైకి ఇక్కడ భారాలు ప్రజలపైకి




పశ్చిమాసియాలో సాగు తున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు వంద డాలర్ల మార్కు దాటేసింది. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలకు ఎన్నికలు జరుగు తూ వుండడంతో మోడీ ప్రభుత్వం ఆ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచకుండా నిలుపుజ ్డసింది. ఎన్నికలు పూర్తి కాగానే ఇప్పటికి మూడు రౌండ్లు పెట్రో ధరలను పెంచింది. ఇంక ముందు కూడా పెంచుతుందని గట్టిగా చెప్పవచ్చు. కేవలం బిజెపి సమర్థకులే గాక, అనేకమంది ఆర్థికవేత్తలు ఈ విధంగా ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అని వార్యంగా జరగవలసిన సహజమైన చర్యగా పరిగణిస్తున్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ నడక తీరు గురించిన వారి అవగాహన లోపభూయిష్టంగా ఉండడం వల్లే వారావిధంగా పొరపాటు పడుతున్నారు. ప్రాథమికమైన విషయం ఏమంటే పెట్రో ఉత్పత్తుల డిమాండ్ వాటి ధరలు పెరిగేటప్పుడు తగ్గేదీ కాదు, తగ్గినప్పుడు వాటి డిమాండ్ పెరిగేదీ కాదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడు వాటి వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడు వాటి డిమాండ్ తగ్గిపోదు కాని వేరే ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది.దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. అయితే, ఎక్కువ సందర్భాల్లో చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలు, దానివలన ధరలు పెరగనున్నాయన్న అంచనాలు వచ్చి వాస్తవ చమురు ధరల పెరుగుదలకు దోహదం చేస్తాయి. అయితే, మనం ప్రస్తుతం వాస్తవంగానే చమురు సరఫరా తగ్గిందని, దానివల్లే అంతర్జాతీయ ధరలు పెరిగాయని వాదన కోసం అంగీకరిద్దాం.ఈ విధంగా ప్రపంచ చమురు ధరలు పెరిగినప్పుడు ఏ దేశంలోనైనా అనుసరించగల విధానాలు రెండు విధాలుగా ఉంటాయి. మొదటిది: దేశంలో పెట్రో ఉత్పత్తుల ధరలను, వాటిని ఉపయోగించి తయారు చేసే ఇతర ఉత్పత్తుల ధరలను పెరగనివ్వడం. ధరల పెరుగుదల. మాంద్యం కారణంగా ఆ ఉత్పత్తుల డిమాండ్ తగ్గిపోయి, తగ్గిన చమురు సరఫరాలకు తగినట్టు సర్దుబాటు కావడం ఒక విధానం.ఈ విధానం వలన ఆర్థిక మాంద్యం అనివార్యంగా ఏర్పడుతుంది. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. ఇక రెండవ విధానం: దేశీయంగా చమురు ఉత్పత్తుల ధరలను పెంచకుండా ఉండడం, పెట్రో ఉత్పత్తుల సరఫరాను రేషనింగ్ ద్వారా నియంత్రించడం. అందువలన ఇతర సరుకుల వినిమయం కోసం చేసే ఖర్చు దారి మళ్ళకుండా యథాతథంగా కొనసాగుతుంది. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడదు. ఈ రేషనింగ్‌ను అమలు చేసేటప్పుడు పెట్రో ఉత్పత్తులను ముడిసరుకులుగా వాడే పరిశ్రమలకు సరఫరా కోత పెట్టకుండా కొనసాగించాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. పెట్రో ఉత్పత్తుల సరఫరాను రేషనింగ్ చేసినందువలన వాటి కోసం చేయవల సిన ఖర్చు వేరే ఇతర, దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకుల వినిమయం కోసం ఖర్చు అవుతుంది. అందువలన దేశీయంగా ఆ సరుకుల డిమాండ్ పెరుగుతుంది. అది ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. అందుచేత మొదటి విధానం ఆర్థిక మాంద్యా నికి దారి తీస్తే, రెండో విధానం మరింత ఎక్కువ ఉపాధి కల్పనకు, ఉత్పత్తి పెరుగుదలకు దారి తీస్తుంది.ఇలా చెప్పడం మొదట విడ్డూరంగా అనిపించవచ్చు.ప్రపంచ చమురు ఉత్పత్తులు తగ్గిపోయి, చమురు దిగుమతి తగ్గిపోతే ఆ దేశంలో ఉత్పత్తి ఎలా పెరుగుతుంది? ఉపాధి ఎలా పెరుగుతుంది? అన్న సందేహాలు వస్తాయి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుందని గ్రహించగలిగితే, దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం కలిగించగల బహుళ ప్రభావాలు విదిత మౌతాయి. మరి ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు కదా. అప్పుడేం చేయాలి? ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. ఆ మేరకు బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచవచ్చు. ఆ బడ్జెట్ లోటు పెరగడం పెద్ద సమస్యేమీ కాదు. ప్రపంచ చమురు ధరలు ఇరవై శాతం పెరిగా యనుకుందాం. అప్పుడు దేశంలోకి దిగుమతయ్యే చమురు పది శాతం తగ్గిపోయిందను కుందాం. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది ఎనిమిది శాతం పెరుగుతుంది.ఈ అదనపు విదేశీ మారక ద్రవ్యాన్ని ఎలాగో ఒకలాగ పోగేయాల్సిందే. ఒకవేళ మన దగ్గరున్న డాలర్ నిల్వల నుండి విడుదల చేశారనుకుందాం. అప్పుడు మొదటి విధానాన్ని అమలు చేస్తే, పెట్రో ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు


**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ఔౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఘ్మం% - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



## నల్గొండ జిల్లా డీఈఓ సుశీందర్రావు గారిని కలిసిన తెలంగాణ నాయకులు





పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో ఇటీవల నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పి.సుశీందర్రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుష్పగుచ్ఛంతో స్వాగతిస్తూ శాలువాతో ఘనంగా సత్కరిస్తూ వార్షిక డైరీని బహుకరించారు.
ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొడదల శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు చెన్నోజు కళింగాచారి, జిల్లా జాయింట్ సెక్రెటరీ కారింగు జానయ్య గౌడ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డిఈఓ సుశీంద్రరావు గారు మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి అందరం కలిసికట్టుగా, ఐక్యమత్యంగా పనిచేస్తూ విద్యాభివృద్ధిలో నల్గొండ జిల్లాను తెలంగాణలోనే అగ్రగామిగా నిలిచే విధంగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ నాయకులు మాట్లాడుతూ విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తూ, జిల్లాలో ప్రభుత్వ విద్యాభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల సంక్షేమం మరియు పాఠశాలల మౌలిక వసతుల బలోపేతా

# పిల్లల్లో నాయకత్వ లక్షణాల పెంపుదలకే 'బాల పంచాయతీ'

### చెర్లగౌరారంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం



**నల్లగొండ, జూన్ 6 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'బాల పంచాయతీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాల మేరకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.
కార్యక్రమాన్ని టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. గ్రామస్థాయి నుంచే పిల్లలకు ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ నైపుణ్యాలను పరిచయం చేయడంతో పాటు గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, బాలల భద్రత, విద్యా ప్రమాణాలు, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రశ్నోత్తర సమావేశాలు ఆకట్టుకున్నాయి.
అభిలాషా బిష్త్ మాట్లాడుతూ పిల్లల హక్కుల పరిరక్షణ, వారి భవిష్యత్ నిర్మాణం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, తల్లిదండ్రులు వారికి సమయం కేటాయించి వారి ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల్లోని ప్రతిభను వెలికితీసి సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే పిల్లలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతో పాటు సామాజిక అవగాహన కూడా అవసరమని, బాలలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, మానసిక వికాసం కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో బాలల రక్షణ, సంక్షేమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
యంగిస్థాన్, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో బాలల సాధికారత, సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని స్థానిక సర్పంచ్ హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాం రెడ్డి, ఎంపీడీవో వేద రక్షిత, సీఐలు ఆది రెడ్డి, రాము, కరుణాకర్, ఎస్ఐలు అంజలి, రాజీవ్ రెడ్డి, డీడబ్ల్యూవో కృష్ణవేణి, డీఈవో సుశీందర్ రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ కృష్ణయ్య, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతతో పాటు 300 మందికిపైగా గ్రామస్థులు పాల్గొన్నారు.

# సెమీ కండక్టర్ పరిశ్రమలకు తెలంగాణ అనుకూలం

### ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా మలేషియా కంపెనీలను ప్రోత్సహించండి

### భవిష్యత్తు అవసరాలు, సవాళ్లను ఎదుర్కొనేలా 'ఎకో సిస్టం' అభివృద్ధి

### మలేషియా అత్యున్నత స్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అత్యంత అనుకూలమని... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా మలేషియా కంపెనీలను ప్రోత్సహించాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా ప్రపంచస్థాయి సదుపాయాలతో కూడిన సెమీ కండక్టర్ 'ఎకో సిస్టం'ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మలేషియా -- పెనాంగ్ డిప్యూటీ సీఎం వైబీ జగదీప్ సింగ్ దియో నేతృత్వంలోని ఆ దేశ అత్యున్నత స్థాయి ప్రతినిధుల బృందం శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'తెలంగాణ- మలేషియా(పెనాంగ్)' మధ్య సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏఐ, ఇన్నోవేషన్స్, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్ మెంట్ తదితర రంగాల్లో పరస్పర సహకారానికి గల అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారు. చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో హైదరాబాద్ అంతర్జాతీయ కేంద్రంగా ఎదుగుతోందని ఈ



సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, ఏరో స్పేస్, డిఫెన్స్, ప్రెసిషన్ ఇంజినీరింగ్ తదితర రంగాల్లో తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ ను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ రంగాల్లో పెనాంగ్‌కు ఉన్న అనుభవం... గ్లోబల్ సెమీకండక్టర్ హబ్‌గా తెలంగాణ ఎదిగేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
"తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. ఇరు ప్రాంతాల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకెళ్తాం" అని వైబీ జగదీప్ సింగ్ దియో పేర్కొన్నారు.



# పోచంపల్లి ఇక్కత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం

### చప్రపంచ చిత్రపటంలో పోచంపల్లి ఇక్కత్ కు ప్రత్యేక స్థానం

### చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ అండ

### హైటెక్స్‌లో "త్రెడ్ పోచంపల్లి" ప్రదర్శనలో మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 6:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళాత్మక నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిన పోచంపల్లి ఇక్కత్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడం ప్రతి తెలంగాణవాసికి గర్వకారణమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న "త్రెడ్ పోచంపల్లి" ప్రత్యేక ప్రదర్శనలో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ
పోచంపల్లి ఇక్కత్ కేవలం ఒక వస్త్ర కళ మాత్రమే కాదని, అది తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సృజనాత్మకత, సంప్రదాయ జీవన విధానానికి అద్దం పట్టే అద్భుత కళారూపమని ఆయన అభివర్ణించారు. రంగుల సమన్వయం, నూలు పోగుల్లో కనిపించే అపూర్వమైన డిజైన్లు, తరతరాలుగా వస్తున్న కళాత్మక నైపుణ్యం వల్ల పోచంపల్లి ఇక్కత్ ప్రపంచ ఫ్యాషన్ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని చెప్పారు. చేనేత కార్మికుల కష్టం, పట్టుదల, నైపుణ్యం వల్లే పోచంపల్లి పేరు ప్రపంచ పటంలో నిలిచిందని మంత్రి కొనియాడారు. ఒక చీర తయారీ వెనుక కుటుంబమంతా కలిసి చేసే శ్రమ, సృజనాత్మకత, అంకితభావం దాగి ఉంటుందని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంక్షేమ కార్యక్రమాలు, మార్కెటింగ్ అవకాశాలు, ఆర్థిక సహాయం, శిక్షణ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మరింత గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాల పెరుగుదల ద్వారా వేలాది కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పోచంపల్లి ఇక్కత్‌కు లభించిన జియోగ్రాఫికల్ ఇండికేషన్ (+×) ట్యాగ్ తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిందని మంత్రి



అన్నారు. పోచంపల్లి పేరు నేడు దేశ సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయిలో వినిపించడానికి కారణం చేనేత కార్మికుల ప్రతిభేనని కొనియాడారు. భారతదేశ చేనేత రంగ చరిత్రలో పోచంపల్లి ఇక్కత్‌కు ప్రత్యేక అధ్యాయం ఉందని పేర్కొన్న మంత్రి, ఈ కళను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. యువత కూడా చేనేత రంగం వైపు ఆకర్షితులయ్యేలా ఆధునిక డిజైన్లు, కొత్త మార్కెటింగ్ విధానాలు, డిజిటల్ వేదికల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. "త్రెడ్ పోచంపల్లి" వంటి ప్రదర్శనలు చేనేత కళాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు, కొనుగోలుదారులు, డిజైనర్లు, వ్యాపారవేత్తలు, కళాభిమానులను ఒకే వేదికపైకి తీసుకువస్తాయని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శన ద్వారా పోచంపల్లి ఇక్కత్‌కు మరింత ప్రాచుర్యం లభించి, చేనేత కార్మికుల ఆదాయం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు, సంప్రదాయ కళల పరిరక్షణ విషయంలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసి, ప్రపంచ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. "పోచంపల్లి ఇక్కత్ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే కళగా ఆయన అభివర్ణించారు. చేనేత కార్మికుల చెమట చుక్కలతో అల్లుకున్న ఈ కళాఖండం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.






తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా మంగళవారం కరీంనగర్ లో జరిగిన వేడుకలో హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గారికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్నందుకు గాను వారిని ఘనంగా సన్మానించిన యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్ హుజురాబాద్ కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య తెలంగాణ అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ తునికి సమ్మయ్య మరియు యాదవ చైతన్య వేదిక నాయకులు లంకలపల్లి సారయ్య యాదవ్ దమ్మక్కపేట యాదవ సంఘం అధ్యక్షుడు కొడారి బజార్ యాదవ్ బరిగే కుమార్ యాదవ్ తనుగుల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.





తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి, దర్శనం ప్రత్యేక పూజలు అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం నిర్వహించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు..

# ప్రజల భాగస్వామ్యంతోనే నగరాభివృద్ధి: కమీషనర్ శరత్ చంద్ర

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో రెండో విడత వార్డు సభలు

**నల్లగొండ, జూన్ 6 (అన్వేషణ నేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండో విడత వార్డు సభలు నిర్వహించారు. 13, 14, 15, 16, 17, 21, 22, 23, 24, 44, 45, 46 డివిజన్లలో జరిగిన ఈ సభల్లో ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై విస్తృతంగా చర్చించారు.మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర 15, 16 డివిజన్లలో నిర్వహించిన వార్డు సభలకు హాజరై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. వార్డు స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం చెత్తను నాలుగు విభాగాలుగా వర్గీకరించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను మూలం వద్దనే వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణంతో పాటు వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ సాధ్యమవుతుందని వివరించారు.'జల్ సంచయ్--జల్ భాగీధారి' కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించారు. భూగర్భ జలాల పెంపునకు ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల పూడికతీత, మురుగు కాలువల శుభ్రత, వర్షాకాల సన్నద్ధత చర్యలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, వర్షపు నీటి పారుదల, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు.వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం, దోమల వ్యాప్తిని అరికట్టడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, శుద్ధి చేసిన తాగునీటిని వినియోగించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఘాట్ రోడ్డు కోసం కాదు.. గుప్త నిధుల కోసమే తవ్వుతున్నట్టుంది:

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 6 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టలపై నిర్వహించిన పేలుళ్ల కారణంగా మునుగోడు రోడ్ హౌసింగ్ కాలనీలోని ఇళ్లపై భారీ బండరాళ్లు పడటంతో భయాందోళనకు గురైన స్థానికులను వారి నివాసాల వద్ద కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, సాయంత్రం 6 గంటల సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, సైరన్ మోగించకుండా బ్లాస్టింగ్ నిర్వహించారని ఆరోపించారు. పేలుళ్ల ప్రభావంతో పెద్ద పెద్ద బండరాళ్లు తమ ఇళ్లపై పడటంతో స్లాబ్‌లకు రంధ్రాలు పడి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రేకుల ఇళ్లపై రాళ్లు పడటంతో రేకులు పగిలిపోయాయని, ఇంటి పనుల్లో ఉన్న మహిళల సమీపంలో రాళ్లు పడటంతో తృటిలో ప్రాణాపాయం తప్పిందని చెప్పారు. భయంతో రాత్రి సమయంలో ఇళ్లను విడిచి బంధువుల ఇళ్లలో తలదాచుకోవాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే విధంగా రాళ్లు పడిన ఘటనలు జరిగినప్పటికీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణం పేరుతో సుమారు 20 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరుపుతున్నారని, అంత లోతుగా ఎందుకు తవ్వుతున్నారో అర్థం కావడం లేదని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నారేమోననే సందేహాలను కూడా వారు వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై స్పందించిన కంచర్ల భూపాల్ రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాలకు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఓపెన్ బ్లాస్టింగ్ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనల్లో ప్రాణనష్టం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఘాట్ రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన డీపీఆర్, అంచనా వ్యయాలు సిద్ధం చేశారా? టెండర్ ప్రక్రియ నిర్వహించారా? లేక నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించారా? అసలు పనులకు పరిపాలనా అనుమతులు ఉన్నాయా? అని అధికారులను ప్రశ్నించారు. బ్లాస్టింగ్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కార్పొరేటర్లు మారగోని భవాని





గణేష్, పెరిక యాదయ్య, బాణావత్ దీప్లా, కుందూరి దీపిక-ప్రవీణ్ రెడ్డి, గోపగోని స్వాతి-రాజశేఖర్, యడవల్లి సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దండంపల్లి సత్తన్న, స్థానిక నాయకులు పెరిక కరుణ్ జయరాజ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులు

### పాక్షికంగా ధ్వంసమైన విగ్రహం.. శుద్ధి చేసి పాలాభిషేకం చేసిన టీడీపీ నేతలు

### దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి : కసిరెడ్డి శేఖర్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 6 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో విగ్రహం పాక్షికంగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేయడంతో విగ్రహం పూర్తిగా కాలిపోకుండా కాపాడగలిగారు. విషయం తెలుసుకున్న నల్లగొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, ఎల్వీ యాదవ్ తదితరులు విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఘటన అత్యంత బాధాకరమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. అవినీతి మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన దేశంలో మొట్టమొదటిసారిగా కూడు, గూడు, గుడ్డతో పాటు వితంతు, వృద్ధాప్య పింఛన్లు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అటువంటి మహానేత విగ్రహానికి నిప్పంటించడం సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం





అవుతుందనే భయంతో కొందరు కుట్రపూరితంగా ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను 24 గంటల్లో గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్లగొండ ఎస్పీకి టీడీపీ తరఫున మెమోరాండం అందజేశారు. లేని పక్షంలో పార్టీ జాతీయ, రాష్ట్ర, పార్లమెంట్ స్థాయిల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ ఘటన వెనుక ఎవరున్నా వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, ఎం.కె.ఐ. సిద్ధిక్, కాంచనపల్లి క్రాంతికుమార్, వనమా మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## టీయూడబ్ల్యూజె (ఐజెయూ) అభివృద్ధికి కృషి చేస్తా

### నియోజకవర్గ కోశాధికారిగా సోమ చంద్రశేఖర్ ఎన్నిక

**నల్లగొండ, జూన్ 6 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**




టీయూడబ్ల్యూజె (ఐజెయూ) సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కోశాధికారి సోమ చంద్రశేఖర్ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సోమ చంద్రశేఖర్‌ను నియోజకవర్గ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాత్రికేయుల సంక్షేమం, సంఘం బలోపేతం, సభ్యుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సంఘం అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతానన్నారు

## పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి: గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ/హైదరాబాద్,జూన్ 6 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

మాదాపూర్‌లోని హైటెక్స్ ప్రాంగణం నాలుగో ప్రదర్శన మందిరంలో నిర్వహిస్తున్న "పోచంపల్లి థ్రెడ్" చేనేత వస్త్ర ప్రదర్శనను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించిన ఆయన, చేనేత ఉత్పత్తులను వీక్షించి వర్తకులు, నేయకారులతో ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ పోచంపల్లి చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు, ఖ్యాతి ఉన్నాయని పేర్కొన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఢిల్లీలో సహచర ఎంపీలు, కేంద్ర మంత్రులకు పోచంపల్లి శాలువాలు కప్పి, భూదాన్ పోచంపల్లి చేనేత వస్త్రాల విశిష్టతను వివరించేవాడినని గుర్తుచేశారు. పోచంపల్లి చేనేత కళాకారుల నైపుణ్యం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత రంగ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేశానని తెలిపారు. చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు నేయకారులకు ఉపాధి కల్పించినట్లవుతుందని చెప్పారు. హైటెక్స్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఈ ప్రదర్శనను ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి, నాణ్యమైన చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేయకారులను ప్రోత్సహించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.






డాక్టర్ బొమ్మెర సమ్మయ్య ను ఓయూ జెఏసి నాయకులు ఘనంగా సన్మానించారు ఈసందర్భంగా ఓయూ జేఏసీ నాయకులు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండే మా సమ్మయ్య అందరివాడు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పదవిని ఇవ్వడం అభినదనియం ఇంక ఎన్నో ఎన్నెన్నో ఉన్నతపధ్వలు పొందాలని కోరుకుంటూ హృదయ నమస్సుమాంజలులు

RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




## రోహిత్, కోహ్లీ వన్డే సిరీస్ ఆడతారా?

### ఫిట్‌నెస్‌పై కొనసాగుతున్న సస్పెన్స్

అఫ్ఘానిస్థాన్‌తో జూన్ 13 నుంచి ప్రారంభం కానున్న 3 వన్డేల సిరీస్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. గాయాల కారణంగా వీరిద్దరూ దూరమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే స్పందించారు. ఫిట్‌నెస్ ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయని, వైద్య బృందం నివేదిక ఆధారంగా త్వరలోనే అధికారిక నిర్ణయం ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ .. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా వీరిద్దరూ అడుగులు వేస్తున్నారు. ఇక స్వదేశంలో జూన్ 13 నుంచి అఫ్ఘానిస్థాన్‌తో భారత్ వన్డే సిరీస్‌లో ఆడనుంది. మొత్తంగా మూడు వన్డే మ్యాచ్‌లు ఈ సిరీస్‌లో జరుగుతాయి. ఇందుకోసం ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ రోహిత్, కోహ్లీలు ఈ సిరీస్‌లో ఆడేది అనుమానంగా మారింది. ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. శుభమన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. అయితే గాయాల కారణంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వన్డే సిరీస్‌కు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై రకరకాల వార్తలు వస్తున్నాయి. రోహిత్ దూరమయ్యాడని.. కోహ్లీ ఆడతాడా లేడా అనేది తేలాల్సి ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే ఈ విషయంపై అప్‌డేట్ ఇచ్చాడు. “బయట ఎలాంటి చర్చ జరిగినా అనవసరం. అధికారికంగా మేం త్వరలోనే సమాచారం ఇస్తాం. విరాట్ కోహ్లీ లేదా రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్లు సిరీస్‌లో ఆడకపోవడం బిగ్ న్యూస్ అవుతుందని తెలుసు. ఫిట్‌నెస్‌కు సంబంధించి ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయి. సిరీస్ ప్రారంభానికి ఇంకొంత సమయం ఉంది. ఆలోగా మేం నిర్ణయం తీసుకుంటాం. ఫిట్‌గా ఉంటే తుది జట్టులో ఉంటారు. లేకపోతే అందుకు తగినట్టుగా మార్పులు చేసుకుంటాం. వైద్య బృందం నిర్ణయం తర్వాత.. ఆయా ఆటగాళ్ల పరిస్థితిపై అధికారికంగా స్పందిస్తాం” అని టెన్ డస్కటే చెప్పాడు.

## వైభవ్ సూర్యవంశీకి టీమిండియా పిలుపు?

ఐపీఎల్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకురావాలనే వాదన చాలా బలంగా వినిపిస్తోంది. లెజెండ్రీ క్రికెటర్ల దగ్గర నుంచి సామాన్య అభిమాని వరకూ వైభవ్ టీమిండియాలోకి రావాలనే కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ కూడా అటువైపు అడుగులు వేస్తోంది. సూర్యవంశీకి జాతీయ జట్టులో చోటు కల్పించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ కూడా తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా సూర్యకుమార్ యాదవ్ స్థానంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్‌ను ఆడించాలని చూస్తోంది. టీమిండియా టీ20 వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ శకం ఇక దాదాపు ముగిసినట్టే. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్‌ను టీమిండియా టీ20 కెప్టెన్‌గా తొలగిస్తున్నారనే వార్తలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆ ప్లేస్‌లో సర్పంచ్ సాబ్ శ్రేయాస్ అయ్యర్‌ను నూతన కెప్టెన్‌గా నియమిస్తున్నారని కూడా తెలుస్తోంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024, 2026లో వరుసగా రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్.. ఇప్పుడు మూడోసారి టైటిల్ గెలిచి రికార్డు సృష్టించాలని ఉంది. దాంతో టీ20 వరల్డ్‌కప్ 2028 టార్గెట్‌గా బీసీసీఐ అడుగులు వేస్తోంది. ఆ క్రమంలోనే సూర్యకుమార్ యాదవ్‌ను తప్పించనున్న బీసీసీఐ.. యువ ఆటగాళ్లు, అనుభవం ఉన్న ప్లేయర్లతో జట్టును సిద్ధం చేయాలని ఫిక్స్ అయినట్టుంది. ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీతో పాటు రెండుసార్లు ఆర్సీబీని ఛాంపియన్‌గా నిలిపిన రజత్ పటిదార్‌ను టీ20 జట్టులోకి తీసుకురావాలని బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే జాతీయ జట్టులో చోటు కల్పించడం సరైనదేనా? అనే చర్చ జరుగుతున్నప్పటికీ.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ మాత్రం సూర్యవంశీకి టీమిండియా క్యాప్ అందించాలని చాలా సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను పూర్తిగా తొలగిస్తే అతని స్థానంలో నెంబర్ 4లో రజత్ పటిదార్‌ను ఆడిస్తే బాగుంటుందేమో అని బీసీసీఐ పరిశీలిస్తోంది. పటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ వరుసగా రెండు ఐపీఎల్ టైటిల్స్ గెలవడమే కాకుండా.. కెప్టెన్ ధోనీ, రోహిత్ శర్మ సరసన కూడా నిలిచాడు. దాంతో పాటు ఐపీఎల్ 2026లో కెప్టెన్‌గా సక్సెస్ కావడమే కాకుండా 192.69 స్ట్రయిక్ రేట్‌తో 501 పరుగులు కూడా చేసి సత్తా చాటాడు. టీమిండియాలోకి వైభవ్‌ను వీలైనంత త్వరగా తెచ్చేందుకు బీసీసీఐ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే సూర్యవంశీని ఈ నెలలో శ్రీలంకలో జరగనున్న ఇండియా - ఏ, అఫ్ఘనిస్థాన్ - ఏ, శ్రీలంక - ఏ మధ్య జరగనున్న ట్రై సిరీస్‌కు కూడా స్క్వాడ్‌లో సెలెక్ట్ చేశారు. ఈ సిరీస్‌లో వైభవ్ తన సత్తా చాటితే రానున్న కాలంలో టీమిండియాలో అడుగుపెట్టడం ఖాయమనే చెప్పొచ్చు.




## హర్మన్‌ప్రీత్ ఖాతాలో మరో వరల్డ్ రికార్డు

క్రికెట్ అంటేనే ఇండియా పేరు మార్మోగిపోతోంది. అది ఏ ఫార్మెట్ కాని.. రికార్డులు తిరగరాస్తున్నారు. భారత మెన్ క్రికెట్ జట్టుతో సమానంగా విమెన్ క్రికెట్ జట్టు కూడా పటిష్టంగానే ఉంది. ఇక భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రపంచ రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఇప్పటి వరకు న్యూజిలాండ్ క్రీడాకారిణి సుజీ బేట్స్ (367 మ్యాచ్‌లు) ఆడి టాప్ ప్లేసులో ఉండగా.. ఇంగ్లండ్‌లోని టాంటన్‌లో మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ కెరీర్‌లో 368వ అంతర్జాతీయ మ్యాచ్ పూర్తి చేసుకుంది. దీంతో న్యూజిలాండ్ ప్లేయర్ పేరుతో ఉన్న రికార్డును అధిగమించారు. ఈ జాబితాలో సుజీ బేట్స్ రెండో స్థానంలో ఉండగా ఆస్ట్రేలియాకు చెందిన ఎల్లీస్ పెర్రీ (357 మ్యాచ్‌లు) మూడో స్థానంలో కొనసాగుతున్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన 37 ఏళ్ల హర్మన్‌ప్రీత్ పంజాబ్‌కు చెందిన ఆల్‌రౌండర్. ప్రస్తుతం విమెన్ టీమిండియా జట్టు సారధిగా ఉంది. ఇప్పటివరకు 7 టెస్టులు, 164 వన్డేలు, 197 టీ20 మ్యాచ్‌లు ఆడారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 1-2 తేడాతో కోల్పోయినప్పటికీ నిర్ణయాత్మకమైన ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ హాఫ్ సెంచరీతో రాణించడం విశేషం. 2025లో భారత జట్టుకు తొలిసారిగా మహిళల ప్రపంచకప్ అందించిన కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. అంతే కాదు విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు పలు టైటిళ్లు సాధించిపెట్టిన భారత మహిళల క్రికెట్ సారధిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇక ఆట పరంగా చూసుకుంటే కూడా కౌర్ బ్యాటింగ్, బౌలింగ్ తో పాటు కెప్టెన్సీని కూడా సమర్ధవంతంగా పోషిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభను చాటుకుంటోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించడంపై సహచర క్రీడాకారులు, జట్టు ప్రధాన కోచ్ అభినందనలు తెలిపారు. మహిళల క్రికెట్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో ఆమె స్థిరత్వం, అంకితభావానికి ఈ రికార్డు నిదర్శనమని క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## నా మనసంతా పెద్ది చుట్టే తిరుగుతోంది

### పొలాచ్చి లో ఉండిపోవడంతో రాలేక పోయా

### పెద్ది విజయంపై చిరంజీవి అభినందనలు

తాను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా తన మనసంతా 'పెద్ది' దగ్గరే ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' నేడు ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఒక తండ్రిగా, నటుడిగా తనకెంతో గర్వంగా ఉందంటూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా చిత్రబృందాన్ని అభినందించారు. నేను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా కూడా నా మనసంతా 'పెద్ది' దగ్గరే ఉంది. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం, పెట్టిన శ్రద్ధాసక్తులు అన్నీ దగ్గర నుంచి చూశాను. ఈ రోజు ప్రేక్షకుల ప్రేమ, ప్రశంసలు చూస్తుంటే ఒక తండ్రిగా మాత్రమే కాదు, ఒక నటుడిగా కూడా ఎంతో గర్వంగా అనిపిస్తోంది. 'పెద్ది' పాత్రలో పూర్తిగా లీనం కావడానికి తను అహర్నిశలు చేసిన కృషి, పట్టుదల, నిజాయతీ ప్రతి సన్నివేశంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఈ విజయం అని రామ్ చరణ్‌ను చిరంజీవి ప్రశంసించారు. ఇలాంటి అద్భుతమైన కథను రాసి, అంతే అద్భుతంగా తెరపై ఆవిష్కరించిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు. అలాగే తన తొలి చిత్రాన్నే ఇంత భారీ స్థాయిలో, ఎలాంటి రాజీ లేకుండా నిర్మించిన నిర్మాత వెంకట సతీశ్ కిలారుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించిన నా మిత్రుడు, 'కరునాడ చక్రవర్తి' శివరాజ్ కుమార్‌కు, అప్పలసూరి పాత్రలో అద్భుతంగా జీవించిన నా సోదర సమానుడు జగపతిబాబుకు అభినందనలు. అద్భుతమైన పాటలు, హృదయాన్ని కదిలించేలా నేపథ్య సంగీతాన్ని అందించిన ఏఆర్ రెహమాన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమా విజయంలో భాగమైన జాన్వీ కపూర్ , దివ్యేందుతో పాటు సాంకేతిక నిపుణులందరికీ కంగ్రాట్స్..' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు.





## సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా

### 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్

ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434